


తెలంగాణను, కేసీఆర్ ను వేరుగా చూడలేము


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)





ఎంపీ రవిచంద్ర ను సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం


Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :158 | మంగళవారం 10 జూన్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695


## రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం




**న్యూస్ డెస్క్,09 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క, సీఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## మహిళలకు రూ. 2,500 ఇచ్చే వరకు పోరాటం చేస్తాం..

### ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక




**న్యూస్ డెస్క్,09 జూన్ (కెరటం న్యూస్):** నిజామాబాద్ జిల్లాలో సోమవారం ఇందల్వాయి రామాలయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు

## కేసీఆర్‌ను బద్నాం చేయాలని బీజేపీ-కాంగ్రెస్ కుట్రలు

### : కేటీఆర్




- రెండు పార్టీలకూ ఒకే ఏజెండా
- కాళేశ్వరం నిర్మాణం పూర్తిగా పారదర్శకమే
- దశాబ్దాలు పట్టిన ప్రాజెక్టులు.. కేసీఆర్ నాలుగేళ్లలో పూర్తి చేశారు
- రేవంత్ రెడ్డి పాలన విధ్వంసకరమే ప్రాజెక్టుపై అసత్య ఆరోపణలు -నిజాలు ప్రజెంట్ చేసిన హరీశ్ రావు
- మా పార్టీని ఇబ్బందులకు గురిచేయాలనే కుట్రలు జరుగుతున్నాయి
- మీడియా మేనేజ్‌మెంట్‌తో మోదీ దృష్టిలో పడాలనుకుంటున్న రేవంత్

**న్యూస్ డెస్క్,09 జూన్ (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల విమర్శలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రెండు పార్టీలు ఒక్కటే ఏజెండాతో కలిసి మా పార్టీ అధినేత కేసీఆర్‌ను బద్నాం చేయాలన్న కుట్రతో పనిచేస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక్క వ్యక్తి నిర్ణయం మాత్రమే కాదని, అప్పటి తెలంగాణ మంత్రివర్గం సమష్టి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని గతంలో మంత్రులుగా పనిచేసిన ఈటల రాజేందర్‌తో పాటు హరీశ్‌రావు స్పష్టం చేశారన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం ప్రభుత్వ విధానపర నిర్ణయమని.. ఆచరణలో పెట్టే బాధ్యత అధికారులు, యంత్రాంగంపై ఉంటుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, కాళేశ్వరం అంశంలో దాచాల్సిందేమీ లేదన్నారు.

ఇది సంపూర్ణంగా పారదర్శకంగా జరిగిన పని అని చెప్పారన్నారు. సోమవారం హరీశ్ రావు ప్రజెంటేషన్ చూస్తే అసలు విషయం తెలుస్తుందన్నారు. మొన్న మా బీఆర్ఎస్ పార్టీ నేత హరీశ్ రావు చేసిన ప్రజెంటేషన్‌ను చూసి ఉంటే ప్రతి ఒక్కరికీ కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాధాన్యత, ప్రయోజనం సులభంగా అర్థమయ్యేదని కేటీఆర్ అన్నారు. అరటిపండు వొలిచినట్టుగా హరీశ్ రావు వివరించారని కేటీఆర్ తెలిపారు. 45లక్షల ఎకరాలకు నీరు అందించేలా కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్‌ని ఇతర దేశాల్లో ఏ నాయకుడు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసి ఉంటే, ఆ దేశ చరిత్రలో వారి వారి పేరు అజరామరంగా, శాశ్వతంగా నిలిచిపోయేదని, ఆ నాయకుడి పాలనను ప్రశంసలతో ముంచేత్తేవారన్నారు.

## కుర్చీ కోసం రేవంత్ ఢిల్లీ చుట్టూ

### : బీజేపీ ఎంపీ లక్ష్మణ్




## టీపీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించిన పార్టీ హైకమాండ్

- టీపీసీసీ కార్యవర్గాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది: 27 ఉపాధ్యక్షులు, 69 జనరల్ సెక్రటరీలు
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ నేతలతో కీలక భేటీలు -శాఖల కేటాయింపుపై చర్చ
- టీపీసీసీ ఉపాధ్యక్షుల జాబితాలో బల్మూరి వెంకట్, బొంతు రామ్మోహన్ తదితరులు

## కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికింది:

### భట్టి విక్రమార్క




కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు భట్టి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ గట్టెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు భట్టి.

## ప్రభాకర్ రావు మామూలోడు కాదు.. ప్లాన్ ప్రకారమే విచారణకు వచ్చిండు: బండి సంజయ్




**న్యూస్ డెస్క్,09 జూన్ (కెరటం న్యూస్):** ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మామూలోడు కాదన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్. తమలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్నారని విమర్శించారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిందన్నారు. పథకం ప్రకారమే లొంగిపోయి విచారణకు వచ్చారని చెప్పారు. విచారణలో ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ ను బహిరంగ పర్చాలన్నారు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు తనతోపాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ , జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనుడని అన్నారు.




## నీళ్లు అమ్మి లోన్లు కట్టాలనుకున్నాం..

### కాళేశ్వరం కమిషన్ ముందు హరీశ్ రావు

- మేడిగడ్డ నిర్మాణం మంత్రివర్గ సమిష్టి నిర్ణయం
- తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్పు మహారాష్ట్ర అంగీకారంలేకే
- అన్నీ ఆధారాలతో చెప్పా, దాచాల్సిందేమీ లేదు
- మంత్రుల సబ్‌కమిటీ, సీడబ్ల్యూసీ, ఇంజినీర్ల సూచనల మేరకే లోకేషన్లు మార్పు
- రుణాల కోసం కార్పొరేషన్ ఏర్పాటు -రీపే కి నీళ్లు అమ్మే యోచన : హరీశ్ రావు
- కోవిడ్ వల్ల రెండు సంవత్సరాల ప్రాజెక్ట్ ఆలస్యం
- 141 టీఎంసీల నీళ్లు స్టోరేజ్ సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు నిర్మించాం
- కమిషన్ ముందు 20 ప్రశ్నలకు సమాధానాలిచ్చిన హరీశ్ రావు

**న్యూస్ డెస్క్,09 జూన్ (కెరటం న్యూస్):** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం ఉందని, ఇంజినీర్ల సూచనల మేరకే వీటి స్థలం మార్పు చేశామని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం కమిషన్‌కు వివరించారు. నీళ్లు అమ్మి రుణాలు చెల్లించాలని అనుకున్నట్టు వెల్లడించారు. మేడిగడ్డ నిర్మాణం ఏ ఒక్కరి నిర్ణయం కాదని నిర్మాణానికి ముందు మంత్రులు, అధికారులు అనేకసార్లు భేటీ అయ్యారని అని తెలిపారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ ఎదుట హరీశ్‌రావు విచారణకు హాజరు కాగా ఓపెన్ కోర్టులో కమిషన్ చీఫ్ క్రాస్ ఎగ్జామినింగ్ చేశారు. దాదాపు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన కమిషన్ అన్నీ నిజాలే చెప్తానని హరీశ్‌తో ప్రతిజ్ఞ చేయించారు. విచారణలో భాగంగా మొత్తం 20 ప్రశ్నలు, వాటికి అనుబంధ ప్రశ్నలను సంధించగా ప్రాజెక్టు డిజైన్, సబ్ కమిటీ ఏర్పాటు, నిర్మాణం అంశాలపై హరీశ్‌రావు క్లుప్తంగా వివరించారు. విచారణకు ముందు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌తో ఆయన సమాలోచనలు జరిపారు. అనంతరం ర్యాలీగా బీఆర్కే భవన్‌కు చేరుకుని విచారణకు హాజరయ్యారు.



## లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు!

- ఉన్నోళ్లకు ఇచ్చే ప్రసక్తే లేదు
- మొదటి విడతలో బహుపేదోళ్లకు ఇచ్చాం
- మిగిలిన విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తాం
- ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్,09 జూన్ (కెరటం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్లు లేనోళ్లకే ఇస్తామని... ఉన్నోళ్లు ఆశించినా వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి, తెల్దారుపల్లి, పోలేపల్లి ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావొస్తుందని తెలిపారు.

2 లో




# లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు...!

మొదటి పేజీ తరువాయి



ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చామని పేర్కొన్నారు. ఇంకా అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయని వాటన్నింటిని కూడా ఒక్కరోజు ఆలస్యమైనా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరిచేర్చడంలో కాస్త ఆలస్యమవుతుందని తెలిపారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు, మూడు, నాలుగు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఇప్పుడు ఇళ్లు రాలేదని బాధపడొద్దని రాబోయే విడతల్లో వారికి ఖచ్చితంగా ఇచ్చే బాధ్యత తనదని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే వారికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు.

# రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం : మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయన్నారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీకి అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాల పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్యా, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు.

జిల్లాలో మహిళా సంఘాల సాధికారత : కలెక్టర్ క్రాంతి వల్లూరు

జిల్లాలో మహిళా సంఘాల సాధికారత, పెట్రోల్ బంకులు, పవర్ ప్రాజెక్టుల అభివృద్ధికి సన్నాహాలు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సంగారెడ్డి పట్టణంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహిళా పెట్రోల్ బంక్ ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ బంక్‌ను జిల్లా మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడిపించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. అలాగే కోహీర్ మండలంలో మరో పెట్రోల్ బంకు ఏర్పాటుకు స్థలసేకరణ పూర్తయిందనీ, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో గుమ్మడిదల, నాగలిగిద్ద మండలాల్లో రెండు సోలార్ పవర్ ప్లాంట్ లను పైలట్ ప్రాజెక్టులుగా ఏర్పాటు చేయడానికి భూసేకరణ పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె వివరించారు. ఈ నెల 12వ తేదీ నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలలకు 100 శాతం స్కూల్ యూనిఫాంలు అందజేసేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను బద్నాం చేయాలని బీజేపీ-కాంగ్రెస్ కుట్రలు : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

కానీ, మనదేశంలో మాత్రం రాజకీయ కుయుక్తులు, కుట్రలకు ఇంతటి ఘనమైన కాళేశ్వరం ప్రాజెక్టు పావుగా మారిందని విమర్శించారు. 'బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి ఒకే ఎజెండాతో పనిచేస్తున్నాయి. ఏదో ఒకటి చేసి కేసీఆర్‌ను బద్నాం చేయాలని చూస్తున్నాయి. దున్నపోతు ఈనిందంటే దుడ్డేను కట్టేయమన్నట్టుగా అసత్య ఆరోపణలు చేస్తూ నోటీసులతో వేధిస్తున్నారు' మండిపడ్డారు. ఎలాగైనా మమ్మల్ని ఇరిటేట్ చేయాలని నోటీసులు ఇస్తున్నారని.. తాము ఇప్పటికే ఈ అంశంలో చెప్పాల్సినదంతా స్పష్టంగా చెప్పామన్నారు. కమిషన్ ముందు హరీశ్ రావు పూర్తి అంశాలు వివరించారు. కేసీఆర్ చెప్పేదేమీ కొత్తగా ఉండదన్నారు. భాక్రా నాగల్, నాగార్జున సాగర్, నర్మద, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నిర్మించడానికి దశాబ్దాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్నాయని, కానీ కేసీఆర్ మాత్రం కేవలం నాలుగేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను పూర్తిచేశారని కేటీఆర్ గుర్తు చేశారు.

ఇది సాధారణ విషయం కాదని,, మరో దేశంలో ఇలా జరిగి ఉంటే కేసీఆర్‌కు సమున్నత పురస్కారాలు వచ్చేవి' అన్నారు. కానీ, మన దేశంలో మాత్రం బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇంతటి భారీ ప్రాజెక్టును రికార్డు సమయంలో కట్టినందుకు ఇబ్బందులకు గురి చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే విధ్వంసకర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రస్తుతం నడుస్తున్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా వైఫల్యంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. పదవుల్లోకి రాగానే ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్రాన్ని విధ్వంసకర ఆలోచనలతో నాశనం చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు భయపడే వారెవరు బీఆర్ఎస్‌లో లేరని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీడియా మేనేజ్‌మెంట్‌తో ప్రధాని మోదీ దృష్టిలో పడేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# కుర్చీ కోసం రేవంత్ ఢిల్లీ చుట్టూ : బీజేపీ ఎంపీ లక్ష్మణ్



**న్యూస్ డెస్క్,09 జూన్ (కెరటం న్యూస్):**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం , సీఎం రేవంత్ రెడ్డి పై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన లక్ష్మణ్.. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో అవినీతి తప్ప ఏమీ లేదని, సర్కార్ పూర్తిగా విఫలం అయిందని మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే పారదర్శకంగా కాళేశ్వరం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సంపదను రేవంత్ రెడ్డి ఢిల్లీకి మోస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన గాలికి వదిలి.. తన సీఎం కుర్చీ కాపాడుకోవడం కోసం నిత్యం ఢిల్లీ నాయకుల చుట్టూ చక్కర్లు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాహుల్ గాంధీ కోరిక మేరకు కులగణన, రిజర్వేషన్లు, మంత్రివర్గ విస్తరణ చేశారని.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని రేవంత్ ఢిల్లీ నాయకులకు తాకట్టు పెట్టారని ఫైర్ అయ్యారు. అధిష్టానం ఆజ్ఞలే తప్ప.. ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ నాయకులకు పట్టవని అన్నారు. బీజేపీ స్కూల్లో దేశం, జాతీయవాదం ఉంటాయని.. రేవంత్ రెడ్డి మా స్కూల్లో డ్రాప్ ఔట్ అయ్యి దారి తప్పాడని ఎంపీ లక్ష్మణ్ ఎద్దేవా చేశారు.

# మహిళలకు రూ. 2,500 ఇచ్చే వరకు పోరాటం చేస్తాం.. ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి మభ్యపెట్టారని మండిపడ్డారు. మహిళలకు 2500 ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఇచ్చిన హామీ ప్రకారం కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా వెంటనే తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వేములవాడ రోజుకొక రాజన్న కోడె మరణిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఆలయాలపై ఏ మాత్రం శ్రద్ధ ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజన్న కోడెల మరణాలను ఆపడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు. ఇక ఇందల్వాయి రామాలయం అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని స్థానికులకు భరోసా కల్పించారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో అన్ని గ్రామాల్లో చిన్న ఆలయాలను కూడా అభివృద్ధి చేశామని వివరించారు. రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం కేసీఆర్ హయాంలో రూ. 2 వేల కోట్లు ఖర్చు చేశారని గుర్తుకు చేశారు.

# కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికింది: భట్టి విక్రమార్క



కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు భట్టి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మీ పథకంలో ఆర్టీసీ గట్టెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు భట్టి.

గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ORR పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు . 182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీని ఆర్థికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీకి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో ప్రయాణించారు మంత్రులు,ఎమ్మెల్యేలు.

# నీళ్లు అమ్మి లోన్లు కట్టాలనుకున్నాం.. కాళేశ్వరం కమిషన్ ముందు హరీశ్ రావు

**న్యూస్ డెస్క్,09 జూన్ (కెరటం న్యూస్):** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం ఉందని, ఇంజినీర్ల సూచనల మేరకే వీటి స్థలం మార్పు చేశామని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం కమిషన్‌కు వివరించారు. నీళ్లు అమ్మి రుణాలు చెల్లించాలని అనుకున్నట్టు వెల్లడించారు. మేడిగడ్డ నిర్మాణం ఏ ఒక్కరి నిర్ణయం కాదని నిర్మాణానికి ముందు మంత్రులు, అధికారులు అనేకసార్లు భేటీ అయ్యారని అని తెలిపారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ ఎదుట హరీశ్‌రావు విచారణకు హాజరు కాగా ఓపెన్ కోర్టులో కమిషన్ చీఫ్ క్రాస్ ఎగ్జామినింగ్ చేశారు. దాదాపు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన కమిషన్ అన్నీ నిజాలే చెప్తానని హరీశ్‌తో ప్రతిజ్ఞ చేయించారు. విచారణలో భాగంగా మొత్తం 20 ప్రశ్నలు, వాటికి అనుబంధ ప్రశ్నలను సంధించగా ప్రాజెక్టు డిజైన్, సబ్ కమిటీ ఏర్పాటు, నిర్మాణం అంశాలపై హరీశ్‌రావు క్లుప్తంగా వివరించారు. విచారణకు ముందు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌తో ఆయన సమాలోచనలు జరిపారు. అనంతరం ర్యాలీగా బీఆర్కే భవన్‌కు చేరుకుని విచారణకు హాజరయ్యారు.



తుమ్మల, ఈటల ప్రస్తావన..

విచారణ సందర్భంగా ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశారని, మంత్రుల సబ్ కమిటీ ఏ అంశాలపై స్టడీ చేసిందని కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. రైతులకు ఎక్కువ నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని, సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు, ఈటల రాజేందర్‌తోపాటు తాను ఉన్నట్లు కమిషన్‌కు హరీశ్‌రావు వివరించారు. సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజినీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగిందన్నారు. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చినట్లు వివరించారు. అన్నారం సుందిళ్ల లొకేషన్ మార్చడంపై ఏమైనా చర్యలు తీసుకున్నారా? అని కమిషన్ ప్రశ్నించగా లొకేషన్ మార్పు అంశం పూర్తిగా టెక్నికల్ రిపోర్టుల ఆధారంగా జరిగాయని వ్యాప్కోస్ సంస్థ సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. ప్రాజెక్టుల లొకేషన్లు మార్చే అధికారం అప్పటి ప్రభుత్వం హైపవర్ కమిటీకి ఇచ్చిందని హరీశ్ పేర్కొన్నారు.

కొవిడ్ వల్ల రెండేళ్లు డిలే.

కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటుకు కారణం ఏంటి అని కమిషన్ ప్రశ్నించగా రుణాల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు హరీశ్ రావు వివరించారు. కార్పొరేషన్ ద్వారా తీసుకున్న లోన్స్ రీపేమెంట్స్ ఎలా చేయాలనుకున్నారన్న ప్రశ్నకు నీళ్లను అమ్మి లోన్లను రీ పేమెంట్ చేయాలి అనుకున్నట్టు వివరించారు. కోవిడ్ కారణంగా రెండు సంవత్సరాలు డిలే అయిందని, అప్పటికే మెదక్‌లో కోకోకోలా కంపెనీ లాంటి సంస్థలు వచ్చాయని చెప్పారు. మేడిగడ్డ నుంచి మిడ్ మానేరుకు డైరెక్ట్‌గా నీళ్లు ఇవ్వడానికి సాధ్యం కాదని ఎక్స్‌పర్ట్ కమిటీ చెప్పిందన్నారు. బ్యారేజీలలో నీళ్లను స్టోరేజ్ చేశారా? అన్న ప్రశ్నకు టెక్నికల్ అంశాలు తమ దృష్టిలో ఉండవని సమాధానం చెప్పారు. కాళేశ్వరం రిజర్వాయర్ల ద్వారా 141 టీఎంసీల నీళ్లను స్టోరేజ్ చేశామని హరీశ్ రావు చెప్పారు.

అన్ని ఆధారాలు సమర్పించా..

విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు అన్ని ఆధారాలు కమిషన్‌కు సమర్పించానని చెప్పారు. తమ్మిడి హట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలాసేపు ప్రశ్నించారని చెప్పారు. దీనిపై తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయని, కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి సీఎం ఫడ్నవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినా మహారాష్ట్ర ఒప్పుకోలేదని చెప్పారు.

# ఆగస్టు 15 కల్లా రాష్ట్రంలోని భూ సమస్యలన్ని పరిష్కరిస్తాం: మంత్రి పొంగులేటి

**న్యూస్ డెస్క్,09 జూన్ (కెరటం న్యూస్):**2025, ఆగస్టు15 కల్లా రాష్ట్రంలోని భూ సమస్యలు అన్ని పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంగళవారం మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. కేసీఆర్ రాష్ట్రాన్ని కొల్లగొట్టి రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఆ అప్పులకు మేం నెలకు రూ.6 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్న పేదవాడు బాగుండాలని ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

పేద వాడి చిరకాల కోరిక ఇల్లు కట్టుకోవడమని.. ఆ కలను కాంగ్రెస్ పార్టీ తీరుస్తుందన్నారు. రాష్ట్రంలో తొలి విడతగా నియోజక వర్గానికి 3500 ఇళ్ల చొప్పున మొత్తం 4.5 లక్షల ఇళ్ళు మంజూరు చేశామని పేర్కొన్నారు. 20 లక్షల ఇళ్లు నిర్మించడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ప్రజలను మోసం చేసిందని.. కానీ మేం మాత్రం ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. ధరణికి పోర్టల్?కి భూ భారతికి చాలా తేడా ఉందని.. అధికారులు దేశవ్యాప్తంగా పర్యటించి ఎటువంటి లోపాలు లేకుండా అద్భుతమైన చట్టాన్ని రూపొందించారని చెప్పారు.

రెవెన్యూ అధికారులు మీ ఇంటికి వచ్చి ఏవైనా సమస్యలు ఉంటే సరి చేస్తారని.. మీరు ఎటు తిరగవలసిన అవసరం లేదన్నారు. భూ భారతి చట్టం భవిష్యత్తులో దేశానికే రోల్ మోడల్?గా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనేక భూములు కబ్జాలు చేశారని.. అవన్నీ వెనక్కి తీసుకుని వస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రూ.21 వేలకోట్లు రుణ మాఫీ చేశామని.. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో చేసిన ఋణ మాఫీ కేవలం రూ.17 వేల కోట్లేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అద్భుతమైన పరిపాలన అందిస్తున్నామన్నారు.

# చంద్రబాబు వచ్చినా సరే.. బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకుని తీరుతాం: మంత్రి కోమటిరెడ్డి

**న్యూస్ డెస్క్,09 జూన్ (కెరటం న్యూస్):**గోదావరి నదిపై ఏపీ ప్రభుత్వం నిర్మిస్తోన్న బనకచర్ల ప్రాజెక్ట్?ను ఎట్టి పరిస్థితుల్లో కట్టనివ్వమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు వచ్చినా సరే.. బనకచర్ల ప్రాజెక్ట్?ను అడ్డుకుని తీరుతామని తేల్చిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్టుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని విరమించుకోవాలని సూచించారు. సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం విచారణ కమిషన్ ముందు హరీష్ రావు అన్ని అబద్ధాలే చెప్పాడని ఆరోపించారు.

పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎన్నో అక్రమాలకు పాల్పడ్డాడని.. ఆరు లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణను అప్పుల కుప్పగా మార్చాడని విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తిచేసి నీళ్లు అందిస్తామన్నారు. సొంత బిడ్డే కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని చెప్తుంది. అయినా కేసీఆర్?కు ఇంకా జ్ఞానోదయం కలగట్లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసి తీరుతామని.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి కలను నెరవేస్తుందన్నారు.

బీఆర్ఎస్ హయాంలో పదేళ్ల పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాను కేసీఆర్ ఎండబెట్టారని మండిపడ్డారు. తాను మంత్రి అయ్యాక ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి రూ.1600 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనే కాదు.. చెప్పనివి కూడా చేస్తుందన్నారు. ఫోన్ టాపింగ్ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్?గా తీసుకోవడంతో.. బీఆర్ఎస్ డైరెక్షన్?లో దాక్కున్న ప్రభాకర్ రావు బయటికి వచ్చిందని ఆరోపించారు.

# ప్రభాకర్ రావు మామూలోడు కాదు.. ప్లాన్ ప్రకారమే విచారణకు వచ్చిండు: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనం అయ్యాయని విమర్శించారు. ఆయన వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారు బండి సంజయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడన్నారు. ఆయనవల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారని తెలిపారు. ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారని ప్రశ్నించారు.

కోర్టు నిబంధనలకు లోబడి ప్రభాకర్ రావుపై సీరియస్ గా చర్యలు తీసుకోవాలన్నారు బండి సంజయ్. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందన్నారు. 18 నెలల పాలనలో ఒక్క అవినీతి కేసులో విచారణ కూడా ముందుకు సాగలేదని విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు వినిపించాలని... ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనన్నారు బండి సంజయ్.

# టీపీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించిన పార్టీ హైకమాండ్



**న్యూస్ డెస్క్,09 జూన్ (కెరటం న్యూస్):**కార్పొరేషన్ ఛైర్మన్ నియామకాలు, పీసీసీ కూర్పుపై డిల్లీలో చర్చలు వేగం

తెలంగాణ పీసీసీ కార్యవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సోమవారం పీసీసీలో 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది జనరల్ సెక్రటరీలను ప్రకటించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. పీసీసీ ఉపాధ్యక్షులుగా.. బల్మూరి వెంకట్, బసవరాజ్ సారయ్య, బొంతు రామ్మోహన్, కుమార్‌రావు, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఝాన్సీరెడ్డి, బండి రమేష్, కొండ్రు పుష్పలీల, కె.నీలిమా, బి.కైలాష్‌కుమార్, ఎన్.శ్రీనివాస్, ఆత్రం సుగుణ, గాలి అనిల్‌కుమార్, సీహెచ్ సత్యనారాయణ, ఎల్.ధన్వంతి, ఎం.వేణు గౌడ్, కె.వినయ్ రెడ్డి, కె.మల్లయ్య, ఎం.ఎ.ఫహీం, ఎస్. సురేశ్‌కుమార్, అక్సర్ యూసుఫ్ జాహీ, ఎస్.జగదీశ్వర్‌రావు, నవాబ్ నిజాహిద్ ఆలం ఖాన్, జి.మోహన్ రెడ్డి, సీహెచ్ సంగమేశ్వర్ ఉన్నారు.

మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి గంట పాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య కొత్త మంత్రులకు శాఖల కేటాయింపులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అలాగే పలువురు మంత్రులకు సంబంధించిన శాఖల మార్పుపై ఈ భేటీలో కీలక చర్చ జరిగినట్లు సమాచారం.

మంగళవారం ఉదయం ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశాలున్నాయి. ఖర్గేతో సైతం కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అలాగే మరో ముగ్గురిని మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై సైతం చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అదే విధంగా కార్పొరేషన్ల చైర్మన్ల నియామకం, పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చించే అవకాశం ఉంది.

# కుట్రపూరిత రాజకీయాలకు చెంపపెట్టు

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



కొత్తగూడెం,09 జూన్ (కెరటం న్యూస్): కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుపై వేసిన అనర్హత పిటిషన్ గౌరవ హై కోర్ట్ డిస్మిస్ చేయడం కుట్రపూరిత రాజకీయాలకు చెంపపెట్టు లాంటిదని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. అనర్హత పిటిషన్ డిస్మిస్పై సోమవారం అయన స్పందిస్తూ ప్రజల నియోజకవర్గ ప్రజలు ఏకపక్షంగా కూనంనేనిని కోరుకున్నారని, ప్రజాస్వామ్య పద్దతిలో ఎమ్మెల్యేగా గెలిచినా కూనంనేని అర్హుడు కాదంటూ తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసేందుకు ప్రయత్నాలు జరిగాయని అన్నారు. ప్రజల అభిష్టానికి బిన్నంగా దొడ్డిదారిన అందలం ఎక్కాలని కుట్ర చేసిన వ్యక్తులకు కోర్టు గట్టి సమాధానం చెప్పిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంకులు తొలగిపోయాయని, భవిష్యత్తులో రెట్టింపు ఉత్సహంతో కూనంనేని ప్రజలకు సేవలందిస్తారని, నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి సాధిస్తుందని స్పష్టం చేశారు.

# గూడెంలో మిన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు

## ఎమ్మెల్యే కూనంనేనిపై వేసిన అనర్హత పిటిషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు

## మోటార్ సైకిళ్లతో ర్యాలీ..బాణాసంచా పేల్చి సంబురాలు



కొత్తగూడెం,09 జూన్ (కెరటం న్యూస్): కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుపై ప్రత్యర్థి ప్రోద్భలంతో ఓ వ్యక్తి వేసిన అనర్హత పిటిషన్ ఏడాదిన్నర నిరీక్షణ అనంతరం గౌరవ తెలంగాణ హై కోర్ట్ సోమవారం డిస్మిస్ చేసింది. అనర్హత పిటిషన్ డిస్మిస్ కావడంతో నియోజకవర్గంలో సిపిఐ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్' నుంచి మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్లలో బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని చాటుకున్నారు. ర్యాలీ సందర్బంగా సెంటర్లలో జరిగిన సభల్లో నాయకులు మాట్లాడుతూ దొడ్డిదారిన అందలం ఎక్కుదామనుకున్న ప్రత్యర్థులకు గౌరవ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు చెంపపెట్టులాంటిదని, ఇది ప్రజల గెలుపన్నారు. అప్రజాస్వామికంగా పదవి పొందాలనుకోవడం అవివేకమని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవ హైకోర్టు పరిగణలోకి తీసుకొని న్యాయమైన తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. కూనంనేని నేతృత్వంలో నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తున్న క్రమంలో జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు అభివృద్ధిని, కూనంనేని చేస్తున్న కృషిని అడ్డుకునే కుట్రలు చేస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి సాదిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పల్లపోతూ సాయి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాణయ చారి, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# 52వ డివిజన్ సమస్యలు పరిష్కారం చేయండి - వై విక్రమ్

## విద్యుత్ స్తంభాలు తొలగించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం




ఖమ్మం బ్యూరో,09 జూన్ (కెరటం న్యూస్): స్థానిక సరితా క్లీనిక్ సెంటర్ పై భాగాన ఉన్న గుట్టపై అత్యంత ప్రమాదకరంగా వున్న విద్యుత్ స్తంభాలు తొలగించి వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ 52 వ డివిజన్ సరితా క్లీనిక్ సెంటర్ గుట్టపై దశాబ్దాలుగా అనేక వందల కుటుంబాలు నివాసం వుంటాయని కానీ వారికి కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కార్పొరేషన్ అధికారులు విఫలం చెందారు అని ఆరోపించారు. కార్పొరేషన్ కార్యాలయానికి కూత వేటు దూరంలోనే ఈ ప్రాంతం వుందని, నగరంలో నడి సెంటర్ లో ఈ గుట్ట ప్రజలు వున్నా వారికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యాలు కనపడుతున్నాయి అని ఆరోపించారు. గాలి దుమ్ము వచ్చినప్పుడు చాలా సందర్భాల్లో అక్కడ వున్న రెండు విద్యుత్ స్తంభాలు పూర్తిగా ఒరిగి ఇండ్ల పై పడే ప్రమాదం ఉంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో కూడా అధికారులు దృష్టి సారించడం లేదు అని ఆరోపించారు వెంటనే మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకుని వాటిని తొలగించి వాటి స్థానంలో నూతన స్తంబాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ కె చిన్న హుస్సేన్, బిక్షం, రమాదేవి, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సోనాలికి టీఎన్జీఓస్ నేతల ఘన నివాళులు



పెనుబల్లి,09 జూన్ (కెరటం న్యూస్): పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామంలో పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తున్న పంచాయితీ కార్యదర్శి బాణోత్ సోనాలి సోమవారం రోడ్డు ప్రమాదంలో మరణించడంపై టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు , కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సోనాలి భౌతికకాయానికి బూడిదంపాడు గ్రామంలో నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న సోనాలి చిన్న వయసులోనే మరణించడం ఖమ్మం జిల్లా ఉద్యోగ వర్గాన్ని తీవ్రంగా కలచివేసిందని అన్నారు. ప్రభుత్వం 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శులపై తీవ్ర ఒత్తిడి పని భారం ఉంటుందని వాటిని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులకి నిర్దిష్ట సమయా పాలన అమలు లేకపోవడం, ఇతర శాఖల పనులని కేటాయించడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో స్థానిక ఒత్తిళ్లు, డి ఎస్ ఆర్ యాప్ లో తొమ్మిది లోపు హాజరు వేయాలని అధికారుల ఒత్తిడితో తీవ్ర మానసిక ఆందోళనలకు గురవుతున్నారని వెంటనే యాప్ పద్ధతిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య పనులకు ఒక్కొక్క కార్యదర్శి తమ సొంత డబ్బులు పెట్టుకుంటున్నారని వెంటనే ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పారిశుధ్య నిధులు మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని ఫేషియల్ యాప్ పద్ధతి ఖమ్మం జిల్లాలో ప్రవేశపెట్టి ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్నారని వెంటనే ఫేషియల్ యాప్ పద్ధతిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, కరణ్ సింగ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడు రుక్మా రావు, పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ అధ్యక్షులు ఫాజిల్, ట్రెజరర్ వినోద్, రాష్ట్రనాయకులు వెంకటరమణ మరియు వందలాది మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# డాక్టర్ గోపీనాథ్ కు దాసరి శ్రీనివాస్ శుభాకాంక్షలు



ఖమ్మం టౌన్,09 జూన్ (కెరటం న్యూస్): ఉద్యమ నేత, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్ కు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖమ్మంలో రిటైర్డ్ అగ్రికల్చర్ ఏడి ఫిరంగి రాందాస్, బిఎస్ఎన్ఎల్ డీలర్ శేఖర్, బహుజన సంఘాల నాయకులు సుతారి లక్ష్మణ్, కే నాగేశ్వర రావుతో కలిసి డాక్టర్ గోపీనాథ్ ను కలిసిన శ్రీనివాస్, పుష్ప గుత్సం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భావి జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని, బడుగు బలహీన వర్గాలకు మరింత ఉపయోగ పాడాలని శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు తెచ్చుకోండి

## జేఏసీ జనరల్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాసరావు



ఖమ్మం బ్యూరో,09 జూన్ (కెరటం న్యూస్): ఖమ్మం జిల్లాలో ఎస్సీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, సంక్షేమ శాఖలలో నూతనంగా నియమితులైన 27 మంది వసతి గృహ సంక్షేమ అధికారులు ఈరోజు తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టిజిఈ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా ప్రభుత్వ ఉద్యోగంలోకి వచ్చిన మీరందరూ మంచి పేరు తెచ్చుకోవాలని, పేద విద్యార్థులకు సేవ చేసే అవకాశం మీకు రావడం అదృష్టంగా భావిస్తూ, వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ, మీయొక్క సర్వీసును అందించాలని, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఉద్యోగాన్ని చేస్తూ, మంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు తెచ్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిహెచ్డబ్ల్యువోస్ ఫోరం ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారి కే.తిరుపతిరావు, ఎన్.విజయ, జి.కరుణాకర్, బాలాజీ, బాలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ రవిచంద్ర ను సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం



హైదరాబాద్ బ్యూరో,09 జూన్ (కెరటం న్యూస్): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం ప్రముఖులు శాలువాతో సత్కరించారు. ఇనుగుర్తిలో ఈనెల 3వతేదీన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పిన విషయం తెలిసిందే. విగ్రహావిష్కరణ, ఆ తర్వాత జరిగిన సభ విజయవంతమైన నేపథ్యంలో సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న, గౌరవాధ్యక్షులు గుజ్జునూరి బాబురావు, బేతమల్ల చంద్రయ్య, గుజ్జునూరి వెంకన్న, తమ్మడపల్లి యాదగిరి, కోశాధికారి గోపాన్ దాస్ కృష్ణలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

# మీడియా సమావేశంలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు



హైదరాబాద్ బ్యూరో,09 జూన్ (కెరటం న్యూస్): ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి హరీష్ రావుతో కాళేశ్వరం కమిషన్ ఆఫీస్ వద్ద విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన తర్వాత విలేకరులతో మాట్లాడారు. సచివాలయం సమీపాన ఉన్న బూర్గుల రామకృష్ణారావు భవనంలో కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోస్ కార్యాలయం ఉంది.జస్టిస్ ఘోస్ కమిషన్ విచారణకు హాజరైన హరీష్ రావు, ఆ తర్వాత మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్,డాక్టర్ లక్ష్మారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, చింతా ప్రభాకర్, బండారి లక్ష్మారెడ్డి, డాక్టర్ సంజయ్, కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి, పార్టీ ప్రముఖులు దేవీప్రసాద్ రావు, డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, పద్మా దేవేందర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, డాక్టర్ చిరుమళ్ల రాకేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్,కోతి కిశోర్, వెంకటేశ్వర రెడ్డి, ఉపేంద్రాచారి, వై.సతీష్ రెడ్డి తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.

# తెలంగాణను, కేసీఆర్ ను వేరుగా చూడలేము

## అమెరికా సభలో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి

## ముమ్మాటికీ తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ కేసీఆరే

## అట్లాంటా ఎన్ ఆర్ ఐ లతో జగదీశ్వర్ రెడ్డి, తాతా మధుసూదన్ సమావేశం



ఖమ్మం బ్యూరో,09 జూన్ (కెరటం న్యూస్): ప్రవాస తెలుగు కమ్యూనిటీ ఆహ్వానం మేరకు అట్లాంటా నగరానికి విచ్చేసిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వరరెడ్డి మెట్రో అట్లాంటా తెలుగు సంఘాల మరియు కమ్యూనిటీ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణా పోరాటం మరియు సాధించుకున్న తెలంగాణాలో కేసీఆర్ నాయకత్వాన జరిగిన తెలంగాణా పునర్నిర్మాణం పై ప్రవాస తెలుగు సంఘాల నాయకులకు గుర్తుచేయటం జరిగింది. తెలంగాణా సాధన మరియు అభివృద్ధి రెండు కేసీఆర్ తో విడదీసి చూడలేము అని అన్నారు. ఇప్పటికీ మరియు ఎప్పటికీ తెలంగాణా బ్రాండ్ అంబాసిడర్ కేసీఆర్ మాత్రమేనని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ దంపతులు జగదీశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.





# తెలుగు నేలపై ఐపీఎల్ తరహా టీ20 లీగ్..

## ఆగస్టులో ఆరంభం..!



మూవీ న్యూస్ ,09 జూన్ (కెరటం న్యూస్): పొట్టి క్రికెట్ స్వరూపాన్ని మార్చేసిన ఐపీఎల్ పలు దేశాల్లో టీ20 లీగ్స్‌కు బీజం వేసింది. ఐపీఎల్ సూపర్ హిట్ కావడంతో మనదేశంలో మహిళా క్రికెట్ పురోగతిని దృష్టిలో పెట్టుకొని బీసీసీఐ మహిళల ప్రీమియర్ లీగ్‌కు రూపమిచ్చింది. ఈ నేపథ్యంలో ఆంధ్ర క్రికెట్ సంఘం (ACA) తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా క్రికెట్ అభ్యున్నతి కోసం గతంలో నిర్వహించిన ఐపీఎల్ తరహా లీగ్‌ను పునరుద్ధరించాలని సంకల్పించింది. ఆదివారం విజయవాడలో జరిగిన వార్షిక సమావేశంలో ఏసీఏ ప్రతినిధులు ఈ తీర్మానానికి వచ్చారు.

ఇప్పటికే ఆరు పురుషుల జట్లతో ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌ను నిర్వహిస్తోంది ఏసీఏ. ఈ లీగ్ విజయవంతం కావడంతో మహిళా క్రికెటర్ల నైపుణ్యాలు మెరుగపరచడంతో పాటు వాళ్లకు జాతీయ జట్టుకు ఎంపికయ్యేలా చేయాలని ఏసీఏ లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతకుముందు మహిళా క్రికెటర్లతో ఆంధ్రా ఉమెన్స్ టీ20 లీగ్‌ను నిర్వహించిన అనుభవమూ అసోసియేషన్‌కు ఉంది. మూడు జట్లు తలపడే ఈ టోర్నీ నిరుడు అర్ధాంతరంగా వాయిదా పడింది. అయితే.. ఈ ఏడాది మరొక జట్టును చేర్చి.. మొత్తంగా 4 టీమ్స్‌తో లీగ్‌ను జరపాలనే ఉద్దేశంతో ఉన్నారు క్రికెట్ సంఘం పెద్దలు.

'మహిళా క్రికెటర్ల కోసం ఐపీఎల్ తరహాలో టీ20 లీగ్ జరపాలనే నిర్ణయం రాష్ట్రంలో మహిళల క్రికెట్ అభ్యున్నతి ఏసీఏ కృషికి నిదర్శనం కానుంది. ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్(విజయవాడ ఎంపీ), కార్యదర్శి ఎస్ సతీశ్ మహిళా క్రికెట్ పురోగతికి కట్టుబడి ఉన్నారు' అని సోమవారం ఆంధ్రా క్రికెట్ సంఘం అధికారి ఒకరు వెల్లడించారు. ఆగస్టులో మహిళల టీ20 లీగ్ నిర్వహణకు సన్నాహకాలు చేస్తున్నామని ఏసీఏ వర్గాలు తెలిపాయి.

మిథాలీ రాజ్ కన్వీనర్‌గా

కానీ, ఏకకాలంలో అటు పురుషుల, ఇటు మహిళల లీగ్ నిర్వహణ సవాల్‌గా మారనుంది. ఎందుకంటే.. స్టేడియం, ఆటగాళ్ల కిట్, ఇతర సామగ్రి.. వంటివాటిని తరలించడం ఖర్చు, సమయంతో కూడిన పని. అయినా సరే ఆగస్టులో రెండు లీగ్స్‌ను జరిపేందుకు ఏసీఏ సిద్ధమవుతోంది. ప్రస్తుతానికి నిర్వహణ వ్యయం అంతా అసోసియేషన్ చూసుకోనుంది.

త్వరలోనే దీన్ని ఫ్రాంచైజీ లీగ్‌గా మార్చాలనే ఆలోచనతో ఉంది ఏసీఏ. టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ప్రస్తుతం ఏపీ మహిళా క్రికెట్‌కు కన్వీనర్‌గా వ్యవహరిస్తోంది. ఆమె సలహాలు సూచనలను ఆచరణలో పెడుతూ మహిళా క్రికెట్ కార్యక్రమాలను చూసుకునేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనుంది ఏసీఏ. అంతేకాదు పూర్తిగా మహిళా సభ్యులతో కూడిన సెలెక్షన్ కమిటీకి కూడా రూపమివ్వనుందనే వార్తలు వినిపిస్తున్నాయి.

# ట్రిపుల్ రోల్..

## ఈసారి అంతకుమించి



మూవీ న్యూస్ ,09 జూన్ (కెరటం న్యూస్): బాహుబలి సిరీస్‌తో పాన్ ఇండియా హీరోగా ఎన్నో రికార్డులు క్రియేట్ చేశాడు రెబల్ స్టార్ 'ప్రభాస్'. ప్రస్తుతం ఆయనతో సినిమా చేయాలంటే.. కనీసం 500 కోట్ల బడ్జెట్ పెట్టాల్సిందే. ఇక 'ప్రభాస్' తర్వాత టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను రూల్ చేసిన హీరోగా 'అల్లు అర్జున్' నిలిచాడు. 'పుష్ప2' సినిమాతో ఏకంగా బాహుబలి రికార్డ్‌ను సైతం బ్రేక్ చేసి సంచలనం సృష్టించాడు. ప్రస్తుతానికి ఈ ఇద్దరు పాన్ ఇండియా స్టార్ డమ్‌ను పీక్స్‌లో అనుభవిస్తున్నారు. అలాంటి ఈ ఇద్దరు బిగ్ స్టార్స్.. ఈసారి అంతకుమించి అనేలా ప్లాన్ చేస్తున్నారు. ఒకేసారి ఇద్దరు ట్రిపుల్ రోల్ చేయడానికి రెడీ అవుతున్నారు.

ప్రజెంట్ ఉన్న స్టార్ హీరోలలో 'జూనియర్ ఎన్టీఆర్' మాత్రమే 'జై లవ కుశ' సినిమాలో ట్రిపుల్ రోల్ చేశాడు. ఇప్పుడు ప్రభాస్, బన్నీ అందుకు సిద్ధమవుతున్నారు. 'సందీప్ రెడ్డి వంగ'తో ప్రభాస్ చేయబోతున్న 'స్పిరిట్' సినిమాలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనించబోతున్నాడు. అలాగే.. లవర్ బాయ్ పాత్రతో పాటు గ్యాంగ్‌స్టర్‌గా కూడా నటించనున్నాడట. మరోవైపు.. 'పుష్ప2' తర్వాత అట్లీతో భారీ విజువల్ వండర్ చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సైన్స్ ఫిక్షన్ మూవీలో ఆయన త్రిపాత్రభినయం చేయబోతున్నాడట. బన్నీ డ్యూయెల్ రోల్, ట్రిపుల్ రోల్ చేయడం ఇదే ఫస్ట్ టైం. దీంతో.. ఈ రెండు సినిమాలు సెట్స్ పైకి వెళ్లకముందే భారీ హైప్ క్రియేట్ చేస్తున్నాయి.

ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం ఏంటంటే? ఈ రెండు సినిమాల్లోను బాలీవుడ్ బ్యూటీ దీపిక పదుకొనేను హీరోయిన్‌గా అనుకున్నారు. కానీ దీపిక పెట్టిన కండీషన్ సందీప్‌కు నచ్చలేదు. దీంతో.. స్పిరిట్‌లో 'అనిమల్' హాట్ బ్యూటీ త్రిప్తి డిమ్రిని తీసుకున్నాడు. కానీ.. బన్నీ, అట్లీ ప్రాజెక్ట్‌లో మాత్రం దీపిక ఫైనల్ అయింది. రీసెంట్‌గానే సూపర్ ఉమెన్ అన్నట్టుగా ఒక వీడియోతో ఈ విషయాన్నిఅనౌన్స్ చేశారు మేకర్స్. ఏదేమైనా.. ప్రభాస్, అల్లు అర్జున్ మాత్రం నెక్స్ట్ లెవల్ ప్లానింగ్‌లో ఉన్నారనే చెప్పాలి.

# ఆర్సీబీ కి హైకోర్టులో భారీ ఊరట




మూవీ న్యూస్ ,09 జూన్ (కెరటం న్యూస్): బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 4న ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది మరణించి, 56 మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ కేసులో కర్ణాటక హైకోర్టు ఆర్సీబీ మేనేజ్‌మెంట్‌కు భారీ ఊరట కల్పించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎవరినీ అరెస్ట్ చేయవద్దని రాష్ట్ర పోలీసులను ఆదేశించింది. ఈ ఘటనకు సంబంధించి ఆర్సీబీ, ఈవెంట్ నిర్వహణ సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ పై కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. తమకు ఈ ఘటనతో సంబంధం లేదని, ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ ఆర్సీబీ యాజమాన్యం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది.

తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఎవరినీ అరెస్టు చేయవద్దని ఆదేశిస్తూ.. విచారణను రేపటికి వాయిదా వేసింది కోర్ట్. కాగా కర్ణాటక హైకోర్టు స్వయంగా స్వీకరించిన సుమోటో కేసుపై కూడా రేపే విచారణ జరుగనుంది. ఆర్సీబీ, డీఎన్ఏ ఈవెంట్ నిర్వహణలో నిర్లక్ష్యం, పోలీసుల అనుమతి లేకుండా సోషల్ మీడియాలో ఉచిత పాస్‌లు ప్రకటించడం వల్ల గందరగోళం, తొక్కిసలాట జరిగినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఈ ఘటనపై సీఐడీ దర్యాప్తు, రిటైర్డ్ జస్టిస్ జాన్ మైఖేల్ డి'కున్హా నేతృత్వంలో కమిషన్, మెజిస్ట్రేట్ విచారణను ఏర్పాటు చేసింది.

బెంగళూరు పోలీస్ కమిషనర్‌తో సహా ఐదుగురు ఉన్నతాధికారులను సస్పెండ్ చేసింది. ఆర్సీబీ, ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం, గాయపడినవారి వైద్య ఖర్చులను భరించినట్లు ప్రకటించాయి. ఈ ఘటనపై రాజకీయంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీ నాయకులు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# పవన్ కళ్యాణ్ ఫ్రెండ్‌తో

## రామ్ చరణ్ మూవీ



మూవీ న్యూస్ ,09 జూన్ (కెరటం న్యూస్): టాలీవుడ్ స్టార్ డైరెక్టర్‌గా, పవన్ కళ్యాణ్ సన్నిహితుడిగా త్రివిక్రమ్ తెలుగు ప్రేక్షకులకి చాలా దగ్గరయ్యాడు. ముందుగా రచయితగా తన కెరియర్ ప్రారంభించిన త్రివిక్రమ్ ఆ తర్వాత దర్శకుడిగా మారి మంచి పేరు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం టాలీవుడ్ టాప్ డైరెక్టర్స్‌లో త్రివిక్రమ్ ఒకరు. ఆయన తీసే సినిమాలపై అభిమానులలో భారీ అంచనాలు నెలకొని ఉంటాయి. ఆయన ఇప్పుడు అల్లు అర్జున్ తో ఒక సినిమా చేయాల్సి ఉండగా, దానికి కొద్ది రోజులు పాటు బ్రేక్ పడేలా కనిపిస్తుంది. ప్రస్తుతం బన్నీ అట్లీతో చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత త్రివిక్రమ్ -అట్లీ మూవీ సెట్స్‌పైకి వెళ్లనున్నట్టు తెలుస్తుంది.

ఈ గ్యాప్‌లో హారిక హాసిని బ్యానర్ లో వెంకీ మామతో త్రివిక్రమ్ ఓ సినిమా ప్లాన్ చేసుకున్నారనే టాక్ వినిపిస్తుంది. ఇప్పుడు హఠాత్తుగా రామ్ చరణ్ ప్రాజెక్టు తెరమీదకొస్తోంది. వెంకటేష్ కన్నా ముందు మెగా పవర్ స్టార్ తోనే మాటల మాంత్రికుడు జత కట్టొచ్చనే ప్రచారం జోరుగా నడుస్తుండడంతో ఫ్యాన్స్ లో ఆనందం హద్దులు దాటింది. త్రివిక్రమ్- రామ్ చరణ్ ప్రాజెక్ట్ ఓ రేంజ్‌లో ఉంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే పెద్ది అయ్యాక సుకుమార్ తో చేయాల్సిన సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులకు కనీసం ఏడాది సమయం పట్టేలా ఉంది. అందుకే చరణ్ ఖాళీగా ఉండటం ఇష్టం లేక త్రివిక్రమ్‌తో ప్రాజెక్ట్ ఓకే చేసినట్టు తెలుస్తుంది.

బన్నీ మూవీ లేట్ అవుతున్న కారణంగా ఎవరితో చేయాలనే మీమాంసను త్రివిక్రమ్ లో గమనించిన పవన్ కళ్యాణ్ స్వయంగా సలహా ఇచ్చి మరీ చరణ్ దగ్గరికి పంపినట్టు సన్నిహిత వర్గాల సమాచారం. ఈ కాంబో కోసం సితార ఎప్పటి నుంచో ట్రై చేస్తుండగా, కొత్త నిర్మాణ భాగస్వామ్యంలో తెరకెక్కిస్తారని అంటున్నారు.ఏది ఏమైన త్రివిక్రమ్ ముందు చరణ్ తో చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయట. ఒకవేళ పెద్ది ఏదైనా కారణాల వల్ల ఆలస్యమైతే వెంకటేష్‌తో సినిమా చేసే అవకాశం ఉంది.మరి దీనిపై ఎప్పుడు క్లారిటీ వస్తుందో చూడాలి.